


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 17 జూన్ 2025

పేజీలు : 8


# అర్హులందరికి 'తల్లికి వందనం' అందాలి

## నగదు జమ కాలేదంటూ వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం




**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** తల్లికి వందనం పథకం కింద ఆర్థిక ప్రయోజనం దక్కలేదంటూ వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద లబ్ధిదారుల వివరాలను, అనర్హుల వివరాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. అర్హత ఉన్నప్పటికీ తమకు ప్రయోజనం కలగలేదని అర్జీలు వస్తే వాటిని తక్షణమే పరిశీలించి



తగినచర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అర్హులందరికీ ఈ పథకం కింద ప్రయోజనం దక్కాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం మిగతా 3లో...

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట

## మార్క్‌ఫెడ్‌తో పొగాకు కొనుగోలు నిర్ణయం హర్షణీయం

## సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మేజర్‌న్యూస్:** రైతులను ఆదుకునే లక్ష్యంలో భాగంగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం జరిగిందని పొగాకు రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు పంట ధరలు గణనీయంగా పడిపోవడం, కొనే నాధులే లేకున్నా పరిస్థితుల్లో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగారైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 300 కోట్లు కేటాయించి మార్క్ ఫెడ్ ద్వారా బహిరంగ మార్కెట్లో పొగాకు కొనుగోలు చేయాలన్న నిర్ణయం అభినందనీయమన్నారు. బ్యారెన్ రెన్యువల్ లైసెన్సులు పునరుద్ధరణ కూడా మూడు సంవత్సరాలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది అని డాక్టర్ లక్ష్మీ వివరించారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా కలిసి మాట్లాడి 150 కోట్లు కేంద్రం కూడా పొగాకు కొనుగోలుకు కేటాయించాలని కోరడం జరిగింది. ఇందుకు గోయల్ సానుకూలంగా స్పందించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. అదేవిధంగా ఐదు లక్షల వరకు పొగాకు రైతులకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని కేంద్ర మంత్రి గోయల్ ప్రకటించడం చాలా రైతులకు ఊరటనిస్తుందన్నారు. ఇలా రైతు పక్షపాత ప్రభుత్వమైన కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుంది. కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జరిపిన చర్చలు రైతులకు ఎంతో మేలు చేశాయి. కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా గోయల్ ప్రకటించారు. సుంకాలు జీఎస్టీ తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరారు. హెల్దీ బర్లి పొగాకు కొనుగోలుకు 150 కోట్లు ఆర్థిక సాయం అందించాలని, ఆక్వా ఎగుమతులపై పెంచిన సుంకాలు తగ్గించేందుకు అమెరికాతో చర్చలు జరపాలని, మ్యాంగో గుజ్జుపై జీఎస్టీ తగ్గించాలని, పామాయిల్ దిగుమతి సుంకాలు తగ్గించాలని గౌరవ ముఖ్యమంత్రి కోరగా వీటన్నింటిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంపూర్ణ సహకారం అందిస్తానని అనడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ లక్ష్మీ మిగతా 3లో...

# ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలి: ఎస్పీ



## జిల్లా పోలీసు 'మీకోసం'కు 65 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 65 అర్జీలు వచ్చాయి. ఎస్పీ ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మిగతా 3లో...



## పి-4లో జిల్లా అధికారులు భాగస్వామ్యం కావాలి: కలెక్టర్

5లో

## పారిశుద్ధ్యం మెరుగుపడేలా కార్యదర్శులు పని చయాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయానికి సోమవారం డిప్యూటీ ఎంపీడీవో ఎన్. కుమారస్వామి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాల సిబ్బందితో ఆయన సమావేశ ఏర్పాటు చేసి ముందుగా పరిచర్య చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి పంచాయతీలో ఉన్న డంపింగ్ యార్డ్ షెడ్లలోనే తడి, పొడి, చెత్తను వేరుచేసి వేయలని రోడ్డు పక్కన పడేయకుండా చూడాలని సూచించారు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టీ కొట్టు వద్ద, హొటల్లో వద్ద, కిరాణా షాపుల వద్ద, టీ గ్లాసులు వ్యర్ధలు పడవేయకుండా చెత్త వేసుకునే డబ్బాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ పారిశుద్యం మెరుగుపడేలా కార్యదర్శులు పనిచేయాలన్నారు. అనంతరం నూతన డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామిని దృశ్యాలవాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, నిజాంపట్న పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా బ్రహ్మారెడ్డి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారిగా బి.బ్రహ్మారెడ్డి సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన పల్నాడు జిల్లా మాచర్ల సబ్ డివిజన్ రెంటచింతల మండలం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా రేపల్లె సబ్ డివిజన్, మండల కేంద్రమైన భట్టిప్రోలు విచ్చేశారు. గతంలో ఇన్చార్జి వ్యవసాయ అధికారిగా పనిచేసిన కారంకి లక్ష్మీ ప్రసన్న వేరే ప్రాంతానికి బదిలీ కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. వ్యవసాయ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన బ్రహ్మారెడ్డికి రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు సాదర స్వాగతం పలికారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి : డిప్యూటీ ఎంపీడీవో



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం నూతన డిప్యూటీ ఎంపీడీవో గా ఎన్. కుమారస్వామి సోమవారం బాధ్యతలు చేపట్టారు. నిన్నటి వరకు నిజాంపట్నం డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహించిన ఎం .రవిశంకర్ బదిలీపై చేబ్రోలు వెల్లగా చుండూరు మండలంలో డిప్యూటీ ఎంపీటీవో గా విధులు నిర్వహించి సాధారణ బదిలీపై కుమారస్వామి నిజాంపట్నం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో నెలకొన్న పారిశుధ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. తీర ప్రాంతం అయిన నిజాంపట్నంలో నేను కష్టపడి పని చేస్తానని కిందిస్థాయి సిబ్బందితో పని చేస్తానని ఆయన చెప్పారు. రానున్న వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా కురిసిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపి ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ ఆదేశాల అనుకూలంగా మండలం లో ఉన్న ప్రతి గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి శక్తి వంచనతో ప్రజలకు మెరుగైన సేవలు అదిస్తానని ఆయన చెప్పారు.

## విద్యార్థులకు పుస్తకాలు, బట్టల కిట్స్ అందించిన ఎంపీపీ



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: మండలంలోని పెద్దపులివర్రు గ్రామపంచాయతీ శివారు జిలుగువారిపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలితా మల్లేశ్వరరావు విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన పాఠ్యపుస్తకాలు సమదస్తులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి,ఇష్టపడి విద్యను అభ్యసించాలని,తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించి గ్రామానికి,మండలానికి, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్ధన్,అంగన్వాడీ టీచర్ పి రాజ్యలక్ష్మి,ఎస్తేరు రాణి,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు భూములు ఇవ్వలేం: రైతులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఇండో సోలార్, భారత్ పెట్రోలియం పరిశ్రమలు కరేడు గ్రామంలో ఏర్పాటు చేయవద్దని రైతులు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. మార్చి 25వ తేదీ ప్రభుత్వం 43వ జీవోను విడుదల చేస్తూ 8400 ఎకరాల భూసేకరణ చేస్తున్నట్టుగా జీవో జారీ చేసి ఉన్నందున రెండు పంటలు పండించే భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమని కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారన్నారు. ఫారెస్ట్ భూములు కొన్ని వేల ఎకరాలు నిరుపయో గంగా ఉన్నాయని అందులో పరిశ్ర మలు నిర్మించు కోవచ్చని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విలేకరులతో రైతులు మాట్లాడుతూ బలవంతంగా ప్రభుత్వం భూములు తీసుకోవాలని చూస్తే మా శవాలు మీద పరిశ్రమలు నిర్మించాలి తప్ప ఎట్టి పరి స్థితుల్లో సెంటు భూమిని పరిశ్రమలకు ఇవ్వబో మని రైతులు తెలిపారు. కార్యక్రమంలో మిరి యం శ్రీనివాసులు, బత్తుల రమణారెడ్డి, నల్లపరెడ్డి వరద రెడ్డి, ఆల్చూరి కృష్ణారెడ్డి, దాసరి వెంకా రెడ్డి, గోపిరెడ్డి బ్రహ్మారెడ్డి, చింతం వెంకటరెడ్డి, బూదే రమణయ్య, నలపరెడ్డి సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలకు జాతీయస్థాయిలో గుర్తింపు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చేనేత కార్మికులు తయారుచేసిన కుప్పటం జరీ చీరకు జాతీయస్థాయిలో గుర్తింపు కోసం కృషిచేసిన జిల్లా పరిపాలన అధకారి జి వెంకట మురళిని చేనేత నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరుంబాక చేనేత సహకార సంఘం అధ్యక్షులు దివి రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఓడిఓపి (ఒక జిల్లా, ఒక ప్రోడక్ట్) అనే నినాదంతో చేనేత వారికి యారన్ ఇచ్చి నైపుణ్యత గల కళాకారులు గుర్తింపు తెచ్చే చీరలను తయారు చేయాలని కోరారు అన్నారు. వెంటనే మన జిల్లా కళాకారులు కుప్పటం చీరను తయారుచేసి కలెక్టర్కు చూపించి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చేలా చేసి జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలియజేశారన్నారు. జాతీయ సయిలోప్ర గుర్తింపు పొందిన ఈ అవార్డును జూలై 14వ తేదీన ఢిల్లీలో కలెక్టర్ అందుకోనుండటం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వ తోడ్పాటు ఇలాగే కొనసాగితే చేనేత రంగంలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని అన్నారు. అనంతరం నాయకులు కలెక్టర్ ను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం తరపున కావలసిన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు జీవి నాగేశ్వరరావు, శోభన్ బాబు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బదిలిపై వెళ్తున్న డిప్యూటీ ఎంపీడీవోకు సన్మానం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహించి సాధారణ బదిలీపై వెళ్తున్న ఎం. రవిశంకర్ కు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డిప్యూటీ ఎంపీడీవో రవిశంకర్ ఇక్కడ విధులు నిర్వహించిన కొద్ది కాలంలోనే అందరి మన్ననాలు పొందారని పై అదికారుల ఆదేశాలను అనుకూలంగా నడుచుకుంటూ పనిచేశారన్నారు. మరియు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పుడు కూడా ఇబ్బంది పెట్టేవారు కాదన్నారు. ఉద్యోగానికి వన్నెతెచ్చిన రవి శంకర్ బదిలీపై వెళ్ళటం బాధాకరమ న్నారు. మరియు సిబ్బంది కలత చెందారు. ఇంత తక్కువ సమయంలో అందరి ఆధర అభిమానాలు పొందిన రవిశంకర్ కి భగవంతుడు ఆర్య ఆరోగ్యాలు ప్రసాదించి ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకుంటూ వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతమ్మ, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మూడు పూరిల్లు దగ్ధం



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ధూళిపూడి సౌత్ గ్రామ పంచాయితీ శివారు వాకావారిపాలెంలో ధూళిపూడి వెంకటేశ్వర రావు, ధూళిపూడి నాగవెంకటతేజ, ధూళిపూడి గోపి అంజిబాబు, ధూళిపూడి వెంకటనాగసా యిలకు చెందిన మూడు పూరిళ్ళు, 12 ఎకరాల గడ్డివాము సోమవారం అగ్నికి ఆహుతయ్యింది. ప్రమాదానికి కారణం తెలియలేదు. ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోగా కట్టుబట్టలతో మిగిలామని బాధితులు బోరున విలపిస్తున్నారు. మండల తహశీల్దారు జి. నాంచారయ్య బాధితులకు రూ.15 వేలు నగదు, 60 కిలోల బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, టిడిపి నాయకులు కారంకి ఏడుకొండలు, విచారపు రాఘవయ్య, ధూళిపూడి సామ్రాజ్యం, విఆర్ఓ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల జడ్పిటిసి తిరువీదుల. ఉదయ భాస్కరి పాల్గొని పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ర అరుణ్ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ"మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం కార్పొరేట్ పాఠశాలకు దీటుగా స్కూల్ యూనిఫామ్ ను రూపొందించడం జరిగిందని ప్రభుత్వం కల్పించే ఈ సదుపాయాలను ఉపయోగించుకుని విద్యార్థిని,విద్యార్థులు ఉన్నతస్థితికి చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి వెల్లటూరు గ్రామ సర్పంచ్ బొజ్జారవి,ఎస్ఎంసి చైర్మన్ కట్టా ఆనందబాబు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారిగా అవ్వారు మహేష్ బాబు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె వ్యవసాయ శాఖ ఏవోగా అవ్వారు మహేష్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ బాపట్ల నుండి బదిలీపై వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలలో అన్నదాత సుఖీభవకు సంబంధించి ఎన్రోల్మెంట్ జరుగుతుందని ఏవో చెప్పారు. మంగవరం నుండి వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రుణం పొలం పిలుస్తుంది కార్యక్రమం చేయునట్లు చెప్పారు. వ్యవసాయ కార్యక్రమాలు ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్లు సిసిఆర్సి కార్డుల గురించి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో రివ్యూ నిర్వహించారు. అలాగే రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ రైతులకు అందుబా టులో ఉంటానని ఏవో అవ్వారు మహేష్ బాబు తెలియజేశారు.

## ఈ కేవైసీ చేయించుకోండి: ఏవో

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల వ్యవసాయ అధికారి వి నరేంద్రబాబు సోమవారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ఈయన నరసరావుపేట నుండి కొల్లూరు కు బదిలీ అవ్వగా ఇక్కడ పనిచేసిన ఆర్ వెంకటేశ్వర్రావు బదిలీపై పొన్నూరు వెళ్లారు ఈ సందర్భంగా నరేంద్రబాబు మాట్లాడుతూ కొల్లూరు మండలంలో అర్హులైన రైతు సోదరులందరూ అన్నదాత సుఖీభవ కి సంబంధించి మీ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈ కేవైసీ ని చేయించుకోవాల్సిందిగా కోరడమైనది అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ చేయించుకొనడానికి చివరి తేదీ జూన్ 20 తారీకు లోపు చేయించుకోనవల సిందిగా మండల ఏవో కోరారు.

# డయేరియాపై అవగాహన పెంచుకోవాలి




## పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: డయేరియాపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అతిసార వ్యా శిశువులకు ఒక్క రోజులో మూడు లేదా అంతకన్నా ఎక్కువ సార్లు పలుచగా విరోచనాలు అయినట్లు అయితే దాన్ని అతిసార వ్యాధి అని తెలిపారు. అతిసారవ్యాధి సోకినా శిశువులు తల్లీ పాలు త్రాగలేక పోవడం లేదా తక్కువగా తాగడం, తిన్న ప్రతి ఆహారం వాంతి చేసుకుంటూ ఉండడం, తరచుగా నీళ్ల విరోచనములు కావటం వలన శరీరము డి హైడ్రిషన్ గురికావడం అపస్మారక స్థితిలోకి పోవటం, వేగముగా శ్వాస తీసుకోవడం మొదలగు లక్షణములతో బాధపడుచుంటారు. దీనిని నివారించుటకు 5 సంవత్సరంలోపు పిల్లల అందరికి రోటా వైరస్, తట్టు టీకాలు సరి ఆయన సమయంలో వేయించడం తల్లిపాలు మాత్రమే ఇవ్వటం అదనపు పోషక ఆహారం పెట్టడం విటమిన్ ఎ సిరప్ తిరిగించుట భోజనమునకు ముందు మరుగు దొడ్డి ఉపయోగించిన తరువాత చేతులు సబ్బుతో కడుగుకొనటం మొదలగు నివారణ మార్గములను పాటించడం ద్వారా అతిసారవ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటేశ్వరరావు డి.ఆర్.ఓ. ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల ఫ్యాషన్ షో

## విజేతలకు సర్టిఫికెట్లు అందజేసిన జనసేన నేత కంది రవిశంకర్





ఒంగోలు,మేజర్‌న్యూస్: విక్కీ మీడియా ఆధ్వర్యంలో ఒంగోలులో ప్రధమంగా కిడ్స్ ఫ్యాషన్ వీక్ సీజన్‌వన్ నిర్వహించడం అభినందనీయమని జనసేన జిల్లా నాయకులు రవిశంకర్ గ్రూప్ చైర్మన్ కందిర శంకర్ అన్నారు.ఒంగోలు రవి ప్రియమాల్ లో జరిగిన కిడ్స్ ఫ్యాషన్‌షోకు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలైన చిన్నారులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. విక్కీ మీడియా ఆర్గనైజర్ నూకతోటి వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కిడ్స్ ఫ్యాషన్ షోకు పెద్ద ఎత్తున చిన్నారులు వారి తల్లిదండ్రులు హాజరుకావడం ఒంగోలు నగరంలో ఒకకొత్త ఇచ్చినట్లు అయిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా చిన్న పిల్లలకు ఫ్యాషన్స్ షో నిర్వహించటం పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని తెలిపారు. ఎప్పుడూ చదువు ఒకటే కాకుండా ఇతర అంశాలలో కూడా చిన్నారులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విజేత అయిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విక్కీ మీడియా టీం నాని, విజయ్, రవి చంద్ర, ప్రవల్లిక, సిరి, వైష్ణవి, దివ్య, అనురాధ,ఆనంద్, లక్కీతో పాటు జడ్జిలు సందీప్, గోపి, రహంతుల్లా పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం: డాక్టర్ లలిత్ సాగర్



ముండ్లమూరు మేజర్‌న్యూస్: ముండ్లమూరు గ్రామానికి చెందిన తాతపూడి వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సోమవారం పరామర్శించారు. అధైర్య పడవద్దని టిడిపి పార్టీ బాసటగా నిలుస్తుందని డాక్టర్ సాగర్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమే పల్లి శ్రీను, బేతపూడి రామారావు గుంటుపల్లి రంగనాయకులు వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని పరిటాల వారి పాలెం కుందుర్తి గ్రామ శివారులలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సంతమాగులూరు సీఐ వెంకటరావు ఎస్సై పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి చేశారు పేకాట ఆడుతున్న 12 మంది అదుపులోకి తీసుకున్నట్లు వారి నుండి రెండు లక్షల 2550 రూపాయలు రికవరీ చేసినట్లు సీఐ వెంకటరావు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు.





## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో 50 శాతం రాయితీ జీవోను విడుదల చేయాలి

### – 'మీకోసం'లో కలెక్టర్‌కు ఏపిఈజేయు వినతి –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో 50 శాతం రాయితీ జీవోను విడుదల చేయాలని ఏపిఈజేయు డిమాండ్ చేసింది. సోమవారం మీకోసంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను కలిసి వినతి పత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి కలెక్టర్‌కు వివరించారు. జర్నలిస్టులో వృత్తిలో ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో వారి పిల్లలు చదువు కోసం ప్రైవేటు స్కూల్లో 50 శాతం రాయితీ కల్పించేలా జీవోను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు, జర్నలిస్టులు ఉన్నారు.

## వసతి గృహాల పరిసర ప్రాంతాల్లో దోమల మందు పిచికారి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ రావు సూచ నలతో, మండల ప్రత్యేక అధికారి అనుమతితో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొర్రప్రోలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వున్న ప్రభుత్వ హాస్పిటల్ నందు ఏకలవ్య, గురుకుల హాస్టల్, కస్తూరి బాయ్ హాస్టల్, చిలకచర్ల గూడెం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్, ఏ.సి.ఎం 5శాతం దోమల మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.శంకర్ రెడ్డి. డాక్టర్ యగ్నిక్, హాస్టల్ వార్డెన్, ఎం.పి.హెచ్.ఎస్ ఇజ్రాయెల్, హెల్త్ అసిస్టెంట్ బంగారం విల్సన్, జె.వెంకటేశ్వర్ రెడ్డి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అర్హులందరికి 'తల్లికి వందనం' అందాలి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఏయే కారణాల వలన ఆర్థిక ప్రయోజనం దక్కలేదో సంబంధిత శాఖల అధికారుల ద్వారా వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. 'వనం – మనం' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, హాస్టళ్ల ప్రాంగణాలలో మొక్కలను విరివిగా నాటి, వాటి సంరక్షణ బాధ్యతను సంబంధిత కార్యాలయాల అధికారులకు , సిబ్బందికి అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగులో ఉన్న గోకులం షెడ్డుల నిర్మాణ బిల్లులు వారం రోజుల్లో జమ అవుతాయని ఆమె తెలిపారు. హౌసింగ్ పథకంలో లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని కేవలం ఇళ్ల నిర్మాణానికే వారు వినియోగించేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి వారం ఇళ్ల నిర్మాణంలో పురోగతి స్పష్టంగా కనిపించేలా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ఆరేళ్ల లోపు చిన్నారులందరూ ఆధార్ కార్డులు పొందేలా చూడాలని చెప్పారు. పాఠశాలల్లో టాయిలెట్లను తనిఖీ చేసి సంబంధిత ఫోటోలను యాప్‌లో రెగ్యులరుగా అప్లోడ్ చేసేలా చూడాలని స్పష్టం చేశారు. సిటిజన్ ఈ–కేవైసీ కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో చిరంజీవి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డి.ఎం.హెచ్.ఓ వెంకటేశ్వర్లు, డి.పి.ఓ గొట్టిపాటి వెంకట నాయుడు, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. అంతేకానీ ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి వలే రైతులకు మద్దతు తెలిపినట్లు నటించి, రైతుల పొగాకును వైసీపీ అల్లరి మూకలు విధ్వంసం సృష్టించి నాశనం చేయడం మా ప్రభుత్వ నైజం కాదన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి రైతులకు జరిగిన నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పొగాకు రైతులను, మిర్చి రైతులను ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వివరించారు.

## ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలి: ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, జాబ్,మనీ మోసాలు, ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చారు. సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### హెచ్చరించిన ఎస్సై వి వేమన



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వివేమన హెచ్చరించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని లాడ్జిల యజమానులకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాడ్జిలలో చట్ట వ్యతిరేక పనులు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. వ్యభిచారం, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చిప్పకూడు తప్పదని హెచ్చరించారు. లాడ్జి పరిసరాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే లాడ్జిలకు వచ్చి పోయే వారి వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని చెప్పారు. లేకుంటే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 17వ తేది మంగళవారము విద్యుత్ లైన్ మరమత్తులు దృష్ట్యా చీమకుర్తి పట్టణములో రాంనగర్, దిన్నెపురం, విద్యా నగర్, ఎన్ఎస్‌పి కాలనీ ఎంపిఆర్ నగర్ కు చెంది యున్న గృహ, గృహేతర మరియు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 8.00 నుండి మధ్యాహ్నం.2.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించాలని, విద్యుత్ శాఖ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలి



సూర్య ప్రతినిధి బాపట్ల: పి జి ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టర్ కలిసి వినతి పత్రాల ద్వారా కోరారు. తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపగా కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటలు, సాగునీటి కాల్వల ఆక్రమణలను మూడు నెలలలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 24,327 నీటి సంఘాల కమిటీలు ఉన్నాయన్నారు. 48,020 ఎకరాలు నీటి సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. 305 చెరువులు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. 2,449 మంది అక్రమణదారులు 299 ఎకరాలను ఆక్రమించారని చెప్పారు. ఆక్రమణలు తొలగించే ప్రక్రియను అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో తమ పేర్లు నమోదు చేసుకున్న వారంతా ఈనెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని కలెక్టర్ చెప్పారు. అంతర్జాతీయ కార్యక్రమా నికి అనుబంధంగా సూర్యలంకలో పదివేల మందితో యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 6.74 లక్షల మంది యోగాంధ్రలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. పీఈటీ ఉపాధ్యాయులు వెయ్యి మంది, ఎన్ సి సి, ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు ఒక వెయ్యి మంది, కేర్ నేచురోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు 500 మంది, యోగాంధ్రలో నమోదు చేసుకున్న వారంతా హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 19న బీరాల నగరవణంలో యోగాంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## వాస్తు శిల్పి వంగరకు ఘన సన్మానం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: యునెస్కో జ్యోతిష్య గృహ వాస్తు సేవారత్న,ఓంకార విశ్వశక్తి గీతా జ్ఞాన వాస్తు పండిట్ వంగర చలమయ్యను రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఘనంగా సత్కరించారు.సోమవారం రేపల్లె పట్టణంలో ఆరుష్ తల్లి పిల్లల సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ప్రారంభో త్సవం సందర్భంగా ఈ సన్మానం జరిపారు.వైద్యశాల నిర్మాణ దశలో తొలుత వాస్తు శిల్పిగా వ్యవహరించిన వంగర చలమయ్యను,వంగర సత్య ప్రసాద్ సిద్ధాంతులను వైద్య శాల ప్రారంభోత్సవం సందర్భంగా శాలువాలతో పూలమా లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకురాతి వెంకటసుబ్బారావు,డాక్టర్ శాయిబోయిన అశోక్ కుమార్, డాక్టర్ ఆకురాతి లలిత వైష్ణవి,తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ విజేత ములగాని ఉదయ్ కృష్ణ రెడ్డికి ఘన సన్మానం




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: సివిల్స్ సాధించాలనే కలను నెరవేర్చుకోవడానికి ఎన్నో అవరోధాలను అధిగమించి లక్ష్య సాధనలో ఎందరికో అందని ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పరీక్షలో 350వ ర్యాంక్ సాధించిన ములగాని ఉదయ్ కృష్ణ రెడ్డిని సోమవారం మండలంలోని కడవకుదురు జెడ్పీ హైస్కూలు ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు కే.రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హైస్కూలు ఉపాధ్యాయ, విద్యార్థుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కే.రామారావు మాట్లాడుతూ ఉదయ్ కృష్ణారెడ్డి జీవితం పలువురికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కొనియాడారు. సాదాసీదా రైతుకూలీ కుటుంబం నుండి వచ్చి సివిల్స్‌లో 350 ర్యాంక్ రావటం అసమాన్యమైందని అన్నారు. ప్రతి విద్యార్థి ఉదయ్ కృష్ణారెడ్డి స్ఫూర్తిగా కష్టపడి భవిష్యత్తులో ఉన్న స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.వెంకట రెడ్డి, కె.అనంత్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్మి దోర్నాల గ్రామం ఎస్సీ కాలనీలో జరిగిన పులుకూరి ఏలియా, కోటమ్మ ప్రథమ పుత్రిక బ్యులా పుష్పాలంకరణ వేడుకలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వైఎస్ఆర్సీపి మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, వైఎస్ఆర్సీపి నాయకులు అల్లు రాంభూపాల్ రెడ్డి, చాట్ల గంగయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' పై బాలికలకు అవగాహన



కొమరోలు, మేజర్‌న్యూస్: గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై బాలికలకు అవగాహన తప్పక అవసరమని ఎస్సై జె నాగరాజు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎంఈఓ 2 వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఉపాధ్యాయినీలు బాలికలకు గుడ్ టచ్ అంటే ఏమిటి బాడ్ టచ్ అంటే ఏమిటి తెలియజేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ జాగ్రత్తగా బాలికలను ప్రత్యేకంగా గమనించుకుంటూ ఉండాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తోటి విద్యార్థులు కావచ్చు, ఉపాధ్యాయులు కావ చ్చు, ఉపాధ్యాయేతర సిబ్బంది కావచ్చు, సమాజంలో ఉన్న ఆకతాయిలు కావచ్చు వారి ప్రవర్తన తీరు, బాలికల పట్ల వ్యవహరిస్తున్న తీరు అసభ్యకరంగా, ఇబ్బందికరంగా తయారైనందున, విద్యార్థినిలకు ఒక దశనుండే తల్లి, అలాగే పాఠశాలలో ఉపాధ్యాయినీలు, మహిళా పోలీసులు ఇలా ఎవరికి అవకాశం ఉన్న సమయంలో వారు వారికి ఏ ఏ ప్రాంతాలలో తాక కూడదో, వాటిని వివరించి తెలియజేస్తూ, జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే బ్యాడ్ టచ్ అనే అవగాహనకు వచ్చిన వెంటనే 100 లేదా 1098 సమాచారం అందించాలని, అలాగే స్థానికంగా అందుబాటులో ఉన్న ఎస్సై లేదా ఇంట్లోనే ఉన్న తల్లి, పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఎవరికైనా సమాచారం అందించి పోలీసులకు చేరవేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచమని కోరితే గోప్యంగానే ఉంచుతూ అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం, చట్టపరంగా శిక్షించడం కూడా జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల సిబ్బంది, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పిలుపునిచ్చిన గ్లోరీ



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మన ఊరు మనబడి అనే నినాదంతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సొపాటి. మండలం లోని సంగుపాలెం ఎంపీపీ స్కూల్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్లను స్కూల్ ప్రధానోపాధ్యాయులు తో కలసి విద్యార్థులకు అందచేసిన డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం రావటం చాలా సంతోషం అదేవిధంగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ముద్రలతో పాఠ్యపుస్తకాలు, అందమైన యూనిఫామ్ తో పిల్లలు ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసించాలని, పాఠశాలలో ఆహ్లాద కరమైన వాతావరణం ఉంది అని, పిల్లలను పాఠశాలలో చేర్పించుటకు ప్రధాన ఉపాధ్యాయురాలు చేస్తున్న కృషి అభినందనీయమని, తల్లిదండ్రులు కూడా మన ఊరు – మనబడి అన్న ఉద్దేశంతో పిల్లలను పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో కూడా నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించడం ఇది మన కూటమి ప్రభుత్వానికి చెల్లుతుంది. విద్య వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ కి, స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలుపుతున్నాము. ఈ సంవత్సరం ఒకటో తరగతి చేరే పిల్లలు కూడా తల్లికి వందనం పథకం అమలు అవుతుందని ఈ అమౌంట్ వచ్చే నెలలో తల్లుల ఖాతాల్లో జమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ కమిటీ కార్యదర్శి చందోలు రవికుమార్ పాల్గొన్నారు.

## విశేషాలంకరణలో శ్రీకామాక్షి చంద్రమౌళీశ్వరస్వామి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారిని అమ్మవారిని పట్టువస్త్రాలు పూలమాలలతో విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు శ్రీకృష్ణశర్మ స్వామివారికి పంచామృత అభిషేకం పూజలుచేసి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అనంతరం శ్రీకామాక్షి అమ్మవారికి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. జేష్ఠ మాసం సోమవారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీకామాక్షి సమేత చంద్ర మౌళీశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.





# పి-4లో అధికారులు భాగస్వామ్యం కావాలి: కలెక్టర్




సూర్యా ప్రతినిధి బాపట్ల: పి-4 బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి-4 కింద డిఆర్డిఏ దత్తతకు తీసుకున్న బంగారు కుటుంబాలకు చేయూతనందించే కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. బంగారు కుటుంబాల జీవనస్థితిగతులను పరిగణాలలోకి తీసుకున్న డి ఆర్ డి ఏ 13 కుటుంబాలను దత్తత తీసుకుంది. వారికి స్థిరమైన జీవనోపాదులు కల్పించడం కొరకు రూ.10.95 లక్షలను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. చెక్కు రూపంలో నగదును బంగారు కుటుంబాలకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఒకరికి బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, ముగ్గురికి వినికిడి యంత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. బంగారు కుటుంబాలకు జిల్లా అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 విధానం బాపట్ల జిల్లాలో అమల్లోకి వచ్చిందన్నారు. అట్టడుగున, అత్యల్ప ఆదాయం ఉన్న కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం సర్వే ద్వారా గుర్తించి బంగారు కుటుంబాలుగా నామకరణం చేసిందన్నారు. అలాంటి కుటుంబాలు బాపట్ల జిల్లాలో 62వేలు ఉన్నాయన్నారు. దీంతో జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు 300 మంది మార్గదర్శిలుగా సంబంధిత వెబ్ పోర్టల్ లో తమ పేర్లు నమోదు చేసుకున్నారని వివరించారు. పి-4 విధానంపై విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఎస్.ప్రవీణ గొర్రెల పెంపకం కొరకు రూ.రెండు లక్షలు, టి లక్ష్మి గృహ నిర్మాణం కొరకు రూ.రెండు లక్షలు, కె.అరుణ కిరాణా దుకాణం కొరకు రూ.ఒక లక్ష, షేక్ కరిష్మా ఇంటి నిర్మాణం కొరకు రూ.ఒక లక్ష, కె.పోలేరమ్మ చేపల వ్యాపారం కొరకు రూ.ఒక లక్ష, సింగోతు లక్ష్మి వ్యవసాయం కొరకు రూ.ఒక లక్ష, తోట కనకమ్మ ఇంటి అప్పు కొరకు రూ.ఒక లక్ష, ఎం. మేరి కూరగాయల వ్యాపారం కొరకు రూ.50 వేలు, కంచర్ల మహాలక్ష్మి ఇంటి నిర్మాణం కొరకు రూ.50 వేలు నగదు అందజేశారు. అలాగే రూ.50 వేలు విలువచేసే వినికిడి యంత్రాలను పద్మ, వెంకట శేషమ్మ, కోటేశ్వరమ్మలకు అందజేశారు. బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ ను పెదగంజాం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వెలుగు అధికారులు కె రవికుమార్, జి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియా కరపత్రిక ఆవిష్కరించిన కలెక్టర్




సూర్య ప్రతినిధి బాపట్ల: అతి సారా వ్యాధి నుండి పిల్లలను కాపాడుదాం అనే నినాదంతో ఐఐసీ అవగాహన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16 నుండి 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 20 25 రెండవ దశ క్రింద కార్యశరణ అమలవుతుందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో నమోదు కాబడిన ఇంటింటి సర్వే ద్వారా ఐదేళ్ల పసిపిల్లలకు జింక్ టాబ్లెట్ షీట్లు తప్పకుండా అందించాలన్నారు. ప్రతి సచివాలయం అంగన్వాడి కేంద్రాలు హెచ్ డబ్ల్యుసి ఆరోగ్య కేంద్రం ఓ ఆర్ టి కార్నర్ తప్పక ఏర్పాటు చేసి అవగాహన పోస్టర్ను ప్రదర్శించాలన్నారు. మండల పురపాలక స్థాయిలో లైన్ డిపార్ట్మెంట్ మహిళా శిశు సంక్షేమ విద్యాశాఖ పంచాయతీ రాజ్ పురపాలక శాఖల సమన్వయంతో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విజయవంతం చేయాలన్నారు. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర స్థాయిలో తల్లులకు, సంబంధిత వ్యక్తులకు ఓఆర్ఎస్ జింక్ టాబ్లెట్లు వినియోగంపై అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. మండల స్థాయి మున్సిపల్ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పత్రికలకు సమాచారం ఇవ్వాలన్నారు. సంబంధిత సమావేశ ఫోటోలు జిల్లా గ్రూపులో పొందుపరచాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం పి ఐ ఓ విభాగానికి మెయిల్ ద్వారా డైలీ రిపోర్ట్ పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ చుక్కా రత్నం మన్మోహన్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మోజస్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, ఆర్ బి ఎస్ కే, ఎన్సిడి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లలిత రాజేశ్వరి, ఆర్డీవో గ్లోరీయా తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధుల వాహనాలు ప్రారంభించిన ఎస్పీ




సూర్య ప్రతినిధి బాపట్ల: ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ద్విచక్ర వాహనాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు 16 వాహనాలను బాపట్ల జిల్లాకు కేటాయించబడినాయి. వాటిని సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం అవరణలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ప్రజలకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది హెల్మెట్ ధరించి పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం, చీలు రోడ్డు, పాత బస్టాండ్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న వారిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులేనని, తలకు బలమైన గాయాలే ఎక్కువ మరణాలకు కారణమవుతున్నాయన్నారు. దీనికి ప్రధాన కారణం హెల్మెంట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. తలకు గాయాలు కాకుండా హెల్మెట్ రక్షణ కల్పిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు వేగవంతంగా ఆ ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులకు సహాయం అందించడానికి, పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అనుకూలంగా ఉండే 16 ద్విచక్ర వాహనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కార్యాలయం నుండి బాపట్ల జిల్లాకు కేటాయించబడినయన్నారు. వాటిలో టీవీఎస్ అపాచీ ఆర్ టి ఆర్ 160 సీసీ ద్విచక్ర వాహనాలు 15, రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ ఒకటి ఉన్నాయన్నారు. వీటికి పోలీస్ సైరన్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, ప్రధమ చికిత్స కిట్ లతో పాటు ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని జత చేయడం జరిగిందన్నారు. బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి, మార్టూరు, చెరుకుపల్లి, భట్టిప్రోలు ప్రాంతాలలో ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి వీటిని వినియోగించనున్నామన్నారు. అంతేకాకుండా బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు - రామాపురం సముద్ర తీర ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించేందుకు, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు ఈ ద్విచక్ర వాహనాలను వినియోగించను న్నామన్నారు. నూతన ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ క్రమబద్ధీకరించే పోలీస్ సిబ్బందికి వారి విధులు మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్.ఐ శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం జమకాని తల్లులకు గ్రీవెన్స్ అవకాశం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రుల యొక్క సంతానానికి ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తల్లుల ఖాతాకు రూ 13 వేలు ఈనెల 12 వ తారీఖున జమ చే యడం జరిగిందని.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా తెలిపారు. సోమవారం అయన విలేకర్ల తో మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలలో పడని తల్లులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సోమవారం నాడు గ్రీవెన్స అవకాశం కల్పించిందన్నారు.విద్యార్ధు ల తల్లి,దండ్రులలో ఏ ఒక్కరు ఐటి రిటర్న్స్ గాని మరి ఏ ఇతర సమస్యల వల్ల గాని తల్లికి వందనం ఆగిన యెడల సదరు సమస్యలను ఈ గ్రీన్స్ ద్వారా పరిష్కారించవలసిందిగా ప్రభుత్వం జారీ చేసినఉత్తర్వులలో తెలియపరిచిందని తూ నుగుంట్ల తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వరికూటి



చుండూరు(భట్టిప్రోలు) మేజర్న్యూస్: వేమూరు నియోజకవర్గం చుండూరు గ్రామ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు మంచాల అశోక్-సుమతి ల కుమారుడు మంచాల రోశయ్య-హన్నా ల వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అశోక్ బాబు తో పాటు చుండూరు మండల ఎంపీపీ జలాది రూబెన్,మాజీ జడ్పీటీసీ గాదె శివరామ కృష్ణారెడ్డి,జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు ఉయ్యూరు రవిశంకర్ రెడ్డి,నాయకులు రమేష్,తదితర వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహి ంచారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 52 మంది అర్జీదారులు కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. చట్టపరంగా విచారించి పరిష్కారం చూపుతామని అర్జీదారులకు ఎస్పీ భరోసా కల్పించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన చట్ట పరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని, అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో డాక్టర్ లలిత్ సాగర్



ముండ్లమూరు, మేజర్న్యూస్: ముండ్లమూరు లో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన గంగినేని సుబ్బు అనూష దంపతుల కుమారుడు శివ పౌమిత్ సాయి చౌదరి జన్మదిన వేడుకల్లో డాక్టర్ లలిత్ సాగర్ పాల్గొన్నారు. శివ పౌమిత్ సాయి చౌదరి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని డాక్టర్ లలిత్ సాగర్ ఆశ్వర దించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను గుంటుపల్లి రంగనాయకులు బేతపూడి రామారావు సోమేపల్లి రామయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## యోగాతో రోగాలను నియంత్రించవచ్చు




నగరం, మేజర్‌న్యూస్: యోగా వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, సమతుల్యత, ఒత్తిడి తగ్గించి మానసిక ప్రశాంతతో ఎన్నో రకాల రోగాలను నియంత్రించవచ్చని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. సోమవారం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో యోగాంధ్రలో భాగంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగాంధ్ర అవగాహన ర్యాలీని డాక్టర్ హరికృష్ణ ప్రారంభించగా, ప్రతి ఒక్కరూ యోగాంధ్ర ప్రదేశ్‌లో భాగస్వాములు కావాలంటూ ప్ల కార్డులు చేబూని పురవీధుల్లో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయా శాఖాధిపతులు డాక్టర్ పి. శ్రీనివాస రావు, డాక్టర్ కె. సురేష్‌బాబు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుశిక్షణ ప్రారంభం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం రామకృష్ణ సేవా సమితిలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు సాగే ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమంను డైరెక్టర్ టి.సందీప్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా సందీప్ బాబు మాట్లాడుతూ మహిళలు కుట్టుశిక్షణ నేర్చుకొని బ్యాంకుల సహకారంతో యూనిట్లు ప్రారంభించి ఉపాధి పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ అంజలి ,రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తిమ్మరాజు వెంకట సుబ్బారావు,శిక్షణ ఉపాధ్యాయులు గోపి,ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి ,ఆదర్శ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు బొమ్మనబోయిన సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లుకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద మార్పువారిపాలెం ప్రధానోపాధ్యాయులు బొంతా వెంకటేశ్వర్లు బదిలీపై చిన్నపులుగు వారిపాలెం పాఠశాలకు వెళ్లారు.ఈ సందర్భంగా పెదమార్పువారిపాలెం గ్రామస్తులు బొంత వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జస్వంత లక్ష్మీ, రమణారావు, విద్యా కమిటీ చైర్మన్ మార్పు వినయ్ కుమార్, మార్పు బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపోలో కార్గో పార్సిల్ ఆఫీస్ ప్రారంభం




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ సెంటర్ నందు నూతనంగా కార్గో పార్సెల్, కొరియర్ సర్వీసును కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సాయనా బేగం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో వేగవంతంగా మీ వస్తువులను సురక్షితంగా 24 గంటలలో గమ్యస్థానమునకు చేరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్గో ఏజెంట్ జొన్నలగడ్డ హరిప్రసాద్, ట్రాఫిక్ ఇంచార్జి బీవీ రావు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పి.మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ స్థలాలు ఇవ్వాలి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: అర్హులైన పేదలందరికీ ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం పెద్దారవీడు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం తహసి ల్దార్ శైలేంద్ర కుమార్‌కి వినతి పత్రం, నివేషణ స్థల దర ఖాస్తులు అందజేయడం జరిగింది. ఈ ధర్నాకు హాజరైన రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు అందలేదని అనేక సంవ త్సరాల నుండి కుటుంబాలు పెరిగి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వారి సంఖ్య పెద్ద మొత్తంలో ఉన్నాయని వారంద రికీ విచారించి అర్హులైన వారి జాబితాను తయారుచేసి ఇంటి నివేసిన స్థలాలు ఇవ్వాలని తాసిల్దార్‌కి విజ్ఞప్తి చేశారు. దోర్నాల రోడ్డులో గల చెరువు పక్కనగల పుచ్చకా యల బోడు వద్ద ప్రభుత్వ భూమి ఉన్నదని, సదరు భూమి లో ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజశేఖర్ రెడ్డి, పెద్దారవీడు రైతు సంఘం నాయకులు మూఢమంచి సుబ్బయ్య, బత్తుల కాశయ్య, నాలి వెంకటే శ్వర్లు, బొమ్మన బోయిన కాశయ్య ధర్నా పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్పం సమావేశం విజయవంతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు ఆదేశానుసారం జిల్లా పర్యటనలో భాగంగా గిద్దలూరు అసెంబ్లీ పర్యటనలో జిల్లా అధ్యక్షులు గిద్దలూరు సాయి బాబా ఫంక్షన్ హాల్‌లో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప విజయోత్సవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, రాష్ట్ర కిసాన్ మొర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి బీజేపీ నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో 11 సం.రాలు పూర్తి అయిన సంధర్భంగా కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాలను ప్రతి బూత్‌లో బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో కరపత్రాలను పంచాలని అంతే కాకుండా పార్టీ సభ్యత్వాలను పెంచాలని కార్యకర్తలకు నాయకులకు సూచించడం జరిగింది. జిల్లాలో గిద్దలూరు అసెంబ్లీ బీజేపీ చాల చురుకైన కార్యకర్తలను కలిగి ఉండడం చాల సంతోషం తెలియచేయడం జరిగింది.

# విద్యామిత్ర కిట్లు విద్యార్థులకు అందజేత



పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని సంగుపాలెం ఎంపీపీ స్కూల్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్లను స్కూల్ ప్రధానోపాధ్యాయులతో కలసి విద్యార్థులకు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం రావటం చాలా సంతోషం అదేవిధంగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ముద్రలతో పాఠ్యపుస్తకాలు, అందమైన యూనిఫామ్‌తో పిల్లలు ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసించాలని, పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది అని, పిల్లలను పాఠశాలలో చేర్పించుటకు ప్రధాన ఉపాధ్యాయురాలు చేస్తున్న కృషి అభినందనీయమని, తల్లిదండ్రులు కూడా మన ఊరు – మనబడి అన్న ఉద్దేశంతో పిల్లలను పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో కూడా నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించడం ఇది మన కూటమి ప్రభుత్వానికి చెల్లుతుంది. ఈ సంవత్సరం ఒకటో తరగతి చేరే పిల్లలు కూడా తల్లికి వందనం పథకం అమలు అవుతుందని ఈ అమౌంట్ వచ్చే నెలలో తల్లుల ఖాతాల్లో జమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ కమిటీ కార్యదర్శి చందోలు రవికుమార్ పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్తు చార్జీలను వెంటనే తగ్గించాలి: షేక్ జిలాని

చీరాల, మేజర్‌న్యూస్: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో చీరాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని మాట్లాడుతూ ప్రజల పూర్తి మద్దతుతో అఖండ మెజార్టీతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న అధిక విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. ముఖ్యంగా గత వైసిపి 9సార్లు విద్యుత్ చార్జీలను పెంచి పేదల జీవితాల్లో అంధకారం నింపిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకిచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఇమ్రాన్, షరీఫ్, రెహమాన్, ఆనంద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పోలీసుశాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోయిన సెల్ ఫోన్లను కనుగుని భాదితులకు స్థానిక యస్ఐ వెంకటేశ్వరనాయక్ అప్పగించారు. వివరాలకు మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన ఏనుబూరిజానీ, చెర్లోపల్లె పంచాయతీ ఏకునాంపురం గ్రామానికి చెందిన కోట తిరుమల రాయుడు, సి.ఎస్.పురం పట్టణానికి చెందిన బండారు బాలవెంకటేశ్వర్లు అనువారు ఇటీవల తమ సెల్ ఫోన్లను పోగొట్టుకుని స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ అధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోయిన సెల్‌ఫోన్ కనుగుని సోమవారం భాదితులకు యస్ఐ సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోయిన విలువైన సెల్ ఫోన్లు కనుగుని అందజేయడం పట్ల ఎస్ఐ వెంకటేశ్వరనాయక్, పోలీసు సిబ్బంది కృషికి పలువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై హైకోర్టులో వాదనలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర మాల ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఫీల్ వేసినట్టు రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లి బిల్లి అశోక్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్సీ వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో లాయర్ శివప్రసాద్రెడ్డి హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ కుమార్ ఠాగూర్, చీమలపాటి రవి వద్ద ఎస్సీ వర్గీకరణ చేసిన విధానాన్ని, తప్పులను వినిపించారు. సుప్రీంకోర్టు చెప్పినటువంటి ఎంపరికల్ డేటా తీసుకోకుండా క్యారీ ఫార్వర్డ్ అనేటటువంటి ఏ లో ఉన్నటువంటి అవకాశాన్ని బీలోకి అక్రముగా లబ్ధి పొందుతున్న విధానాలు మీద న్యాయస్థానానికి వివరించినట్లు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ సంబంధించి నివేదికను రెండు వారాలలో సమర్పించమని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ అన్నవరపు కిషోర్, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మంచితనానికి మారుపేరు మన్నేపల్లి చిన్ని

## చిన్ని దశదిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొందిన మంచితనానికి మారుపేరుగా నిలిచిన నిస్వార్థపరుడు దివంగత మన్నేపల్లి చిన్ని అని కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు అన్నారు. సోమవారం సిఎస్ పురంలో చిన్ని దశదిన కర్మ వేడుకలో పాల్గొన్న కదిరి ముందుగా చిన్ని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో కదిరిబాబురావు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా తన కుడిభుజంలా తన వెన్నంటి ఉండి తనరాజకీయ అభివృద్ధికి ఎన్నికల్లో తన గెలుపు కోసం శ్రమించిన చిన్ని అకాలమరణం తనను కలచివేసినట్లు చిన్ని తమ కుటుంబ సభ్యునిలా ఉండేవారని నిత్యం మేము మా కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా తమకు సలహాలు సూచనలు ఇచ్చేవాడని అంతేకాకుండా మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో కులమతవర్గాలకు పార్టీలక తీతంగా వివాదాలు లేకుండా సామరస్యంగా వ్యవ హరించి పరిష్కరించి పట్టణ ప్రజలలో మంచిపేరు తెచ్చుకున్నట్లు మంచివ్యక్తి మన్నేపల్లి చిన్ని అని అన్నారు. ఈ సందర్భంగా మన్నేపల్లిచిన్ని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అండగా నేనుఉన్నా నని తన అండ సహకారం నిరంతరం ఉంటుందని చిన్ని అకాలమరణం సమాజానికి తీరనిలోటు అని కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని చిన్ని ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తున్నట్లు కార్యక్రమానికి వచ్చిన ప్రజాప్రతినిధులకు, నాయకు లకు, అభిమానులకు, ప్రజలకు నమస్కారం తెలుపుతున్నట్లు కదిరిబాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలుగ్రామాల నుండి చిన్ని అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పాలపర్తి విజేష్ రాజ్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ యువజన కాంగ్రెస్ పాలపర్తి విజేష్ రాజ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. రాష్ట్ర యువతలో చైతన్యం నింపేలా, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు గుర్తింపు గా ఈ బాధ్యతలను అప్పగించారు. తన నియామ కానికి స్పందిస్తూ విజేష్ రాజ్ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, ఏపీసీసీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మణికం ఠాగూర్, భారతీయ యువజన కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ కృష్ణ అల్లవారు, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, వైఐకెబి జాతీయ సమన్వయకర్త నిగమ్ భండారి, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, ఏపీ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మమత నాగిరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు, నిఖిత రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర యువత ఆవేదనలకు వేదికగా మార్చేందుకు, పార్టీ విజయానికి తోడ్పడేందుకు ఉపయోగించుకుంటానని విజేష్ రాజ్ పేర్కొన్నారు.

## అగ్రికల్చర్ టెక్నికల్ ఆఫీసర్‌గా జక్కం మెర్సి బాధ్యతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జక్కం మెర్సీ గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి బేస్తవారిపేట నుండి బదిలీ అయ్యి ప్రస్తుతం సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయం గిద్దలూరు నందు అగ్రికల్చర్ ఆఫీసర్ టెక్నికల్‌గా నియమితులై సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.

## బ్రహ్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలోని బ్రహ్మయ్య కుటుంబానికి మానవత స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పసుపులేటి బ్రహ్మయ్య రోజువారీ కూలీ పని నిమిత్తం ఒంగోలు వెళ్ళి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈయనకు ముగ్గురు కుమార్తెలు. సొంత ఇల్లు కూడా లేదు. దీనస్థితిని ఆ ప్రాంతంవారు మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు తెలియజేయగా వారి పరిస్థితులు యాదృచ్ఛికంగా చూసిన మానవత సంస్థ ప్రతినిధులు ఆయన కుటుంబ సభ్యులకు మానవత సంస్థ ద్వారా రూ.5వేల చెక్కును, దాతల సహాయంతో రూ.4వేల చెక్కును మొత్తం రూ.9వేలు చెక్కును స్థానిక కురిచేడు రోడ్డులో గల ఆంజనేయస్వామి ఆలయ కాంప్లెక్స్ ఆవరణంలో సంస్థ ప్రతినిధులు దేవతి వరప్రసాదు, కపురం శ్రీనివాసరెడ్డి, గొర్రెపాటి వేణు, జె.సుశీలమ్మ, చీదెళ్ళ బసవయ్య, రోశారావు, స్థానిక పెద్దలు పాణెం, రహిమాన్, ల్యాబ్ సత్యంలు అందజేశారు.

## మోడీ పాలనలో ప్రజల సంక్షేమానికి పెద్దపీట

### బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: బీజేపీ పార్టీ పేద ప్రజల కోసమే పార్టీ పనిచేస్తుందని బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు వెల్లడించారు. సోమవారం సాయంత్రం జరుగుమల్లి లో కొండేపి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఎం.బాలకోటయ్య ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరి పరిపాలనలో సందర్భంగా బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపు కున్నారు. తొలుత మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీని వాసులు మాట్లాడుతూ బిజెపి పార్టీని బలోపేతం చేయుటకు పార్టీ కార్యకర్తలు నాయకులు ఇప్పటినుంచే పట్టుదలతో పని చేయాలన్నారు ఈ 11 ఏళ్ల పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అందించడం జరిగిందన్నారు. ఎప్పుడు ఎక్కడ ఎన్నడూ లేని విధంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన పథకాలే పేద ప్రజల స్థిరస్థాయిగా ఉన్నా యన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు చాగంటి కొమ్మల రావు రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇప్పటినుంచి మనం అంతా కలిసి మంచి పని చేయాలని ఈ సంద ర్భంగా ఆయన కొనియాడారు. పార్టీ కోసం పని చేస్తాం పార్టీని గెలిపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అల్లూరయ్య, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు



దర్శి, మేజర్‌న్యూస్: చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. షణ్ముఖ పవన్ శ్రావణి హిమజ అనే విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు పాఠశాల పూర్వ విద్యార్థి గోపాలని సూర్య ప్రకాష్ తల్లిదండ్రులు చిన్న మల్లయ్య లక్ష్మమ్మ జ్ఞాపకం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొమెంట్‌తో పాటు 1116 రూపాయల నగదును అందజేశారు. ఎన్ఎంఎంఎస్ సాధించిన ఆరుగురు విద్యార్థులకు 1500 రూపాయలు విలువచేసే లైబ్రరీ పుస్తకా లను అందజేశారు. సూర్య ప్రకాష్ దంపతులను హెచ్ఎం జి.గురు ప్రసాద్ ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలో ఘనంగా సన్మానించారు.



## ఘనంగా ఉపాధ్యాయుని వీడ్కోలు సమావేశం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ హిందూ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు షేక్ నజీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన రాహేలమ్మలను సోమవారం, పాఠశాల చైర్మన్ పి.ఫిరోజ్ ఖాన్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు షేక్ నజీర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఉపాధ్యాయులకు బదిలీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తానయ్య, వెంకటేశ్వర్లు, నెహ్రూ యూత్ అధ్యక్షులు బి.పుల్లయ్య, ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, విజయలక్ష్మి, అనంతలక్ష్మి, వనిత జ్యోతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌ను కలసిన కళ్ళం



పొదిలి, మేజర్ న్యూస్: కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర రెడ్డిని అమెరికాలో కాసు చారిటబుల్ ట్రస్ట్ పొదిలి పట్టణ ఇన్చార్జి కల్లం సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గత 14 సంవత్సరాలుగా ప్రజాసేవ లక్ష్యంగా కాసు చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని, భవిష్యత్తులో కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసే అనేక కార్యక్రమాలను పొదిలి మండలంలో తనదైన శైలిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి కష్టాలను తీరుస్తున్న కల్లం సుబ్బారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మార్కాపురం నియోజకవర్గంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు సాయం అందిస్తానని కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## పశువైద్యాధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన మని శేఖర్



మద్రిపూడి, మేజర్‌న్యూస్: మద్రిపూడి పశు వైద్యాధికారిగా మంచికల మని శేఖర్ సోమ వారం బాధ్యతలు చేపట్టారు. ఉన్న గురు వాయపాలెం పశువైద్య శాలలో పశు వైద్యాధికారిగా పనిచేసిన మని శేఖర్ మద్రిపూడి పశువైద్యాధికారిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన బాధ్యతలు చేపట్టిన పశువైద్యాధికారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పశుపోషకులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తనను సంప్రదించాలని కోరారు.

## పోటీ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి



గిద్దలూరు, మేజర్ న్యూస్: మండలంలోని పురపాలకలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో అంతర్జా తీయ యోగా దినో త్సవాన్ని పురస్కరించు కుని స్థానిక శాఖ గ్రంథాలయ ఆవరణలో సోమవారం ఉదయం యోగాంధ్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ప్రతినిధి సావిత్రి మాట్లాడుతూ విద్యార్థులు పోటీపరీక్షల్లో పాల్గొని మేధాశక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ పోటీలకు వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి.రామిరెడ్డి, గ్రంథాలయ అభివృద్ధికి కమిటీ కార్యదర్శి ఎస్డి ఫరూఖ్, విశ్రాంత అటవీ శాఖా ఉద్యోగి సుబ్బరాయుడు, విశ్రాంత విఆర్ఓ నారాయణ రెడ్డి, యువ ప్రగతి పథం సభ్యులు శ్రీనివాసులు, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

### బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు



పొదిలి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మోడీ నాయకత్వం 11 సంవత్సరాల సుపరిపాలనపై స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద ప్రజలకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యువజన పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, హర్ ఘర్ జల్ యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం, రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి పథకంల ద్వారా అభివృద్ధి చేసినట్లు తెలిపారు.మెగా ఫుడ్ పార్కుల సంఖ్యను పెంచటం, మహిళలకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా ఆర్థిక సహాయం చేశారన్నారు. ప్రపంచ ఆర్థిక రంగంలో 2014లో 10వ స్థానంలో ఉన్న భారతదేశంను 2025 నాటికి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మారబోతున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4551 కిలోమీటర్లు జాతీయ రహదారులు నిర్మించబడ్డాయన్నారు. ఆయుష్మాన్ ద్వారా ప్రజలకు ఆరోగ్యాన్ని అందుబాటులోనికి తెచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి వికసితభారత్-2047 కలను సాకారం చేసుకోవడానికి, సంకల్పాన్ని నెరవేర్చడానికి, తమ, మన ధనముల ద్వారా మనస్ఫూర్తిగా సహకరిస్తానని స్థానిక బిజెపి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా కన్వీనర్ సయ్యద్ ఖాదర్ భాషా,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి,మండల బిజెపి అధ్యక్షుడు యుద్ధం మహేష్,స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి నేతకు కీలక బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ పరిశీలకునిగా కనుమూరి బాజి చౌదరిని నియమించిన టిడిపి అధిష్ఠానం. గతంలో నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గ పరిశీలకునిగా పనిచేసి రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించారు. అలాగే తదుపరి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి బిసి జనార్దన్ రెడ్డి గెలుపునకు కృషి చేశారు. ప్రస్తుతం క్యాబినెట్‌లో మంత్రిగా బిసి జనార్దనరెడ్డి ఉన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ పార్టి పరిశీలకునిగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి బాజి చౌదరి ధన్యవాదాలు తెలిపారు. పార్టి అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వర్తించి పార్టి అభివృద్ధికి కృషి చేస్తా అని బాజి చౌదరి తెలిపారు. పార్టీ అభివృద్దే పరమావధిగా పనిచేస్తానని తెలిపారు.

# ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలి

### 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీలను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్ విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. నిబంధనల మేర ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారుడికి తెలియజేయాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన ప్రతి అర్జీనీ సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకే

### తల్లికి వందనం పథకంతో ప్రతి కుటుంబంలో ఆనందం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక విద్యకే ఉందని నమ్మి ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యావంతులు కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని అందులో భాగంగా ప్రతి పేదవాడు చదువుకోవాలన్న ఉద్దేశంతో ఇంట్లో ఉన్న ప్రతి ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకమును అమలు చేసినట్లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ తల్లికి వందనంతో వైసిపి తల్లడిల్లి పోతున్నట్లు ఉందని తట్టుకోలేక విమర్శలకు దిగిన వైసిపి నేతలకు తల్లుల నుండి ప్రతిఘటన ఎదురవుతుందన్నారు. సంక్షేమానికి మారుపేరైన తెలుగుదేశం పార్టీ తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టి ఒక చరిత్ర సృష్టించిందని, ఆనాడు జగన్ రెడ్డి అమ్మఒడి అంటూ కేవలం ఇంట్లో ఒక్కరికి మాత్రమే చదువుకునే అవకాశం కల్పిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు విద్యా ప్రాధాన్యతను గుర్తించి ఇంట్లో చదువుకునే ప్రతి ఒక్కరికి విద్యను అందించాలన్న మహోన్నత లక్ష్యంతో తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి 13వేల చొప్పున అందించి ఒక్కో కుటుంబంలో 8మంది వరకు లబ్ధి పొందిన మహోన్నత పథకం ఇదని డాక్టర్ లక్ష్మి అభిప్రాయం చేశారు. ఈ పథకం తో వైసిపి మైండ్ బ్లాక్ అయి ప్రజలలో కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలతను చూసి ఓర్వలేకయువ నేత ఐటీ శాఖ మంత్రి లోకేష్ 2000 తన జేబులోకి వెళ్లాయి అన్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆనాడు జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో అమ్మ ఒడికి 24 వేల కోట్లు ఖర్చు చేస్తే మన కూటమి ప్రభుత్వం ఒక్క ఈ ఏడాది 10వేల 91 కోట్లు ఖర్చు చేయడం, తద్వారా నాలుగు లక్షల 51 వేల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలలో 718.95 కోట్లు ఒక్కరోజులోనే జమ చేయడం ఇది ఒక సంక్షేమ చరిత్రగా చెప్పవచ్చుఅన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడ్డ మన చంద్రన్నకు జేజేలు పలుకుదాం. విద్యార్థులకు స్కూల్ కిట్స్ బ్యాగులు అందజేశాము. పేదరికం లేని సమాజం నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పి4 అమలు చేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లు సంక్షేమం పేరుతో రాష్ట్రంలో సంక్షోభం విధ్వంసం సృష్టించి అభివృద్ధి లేని ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేశారు. నేడు మన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీస్తుంది. నేడు రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనంతో జరుగుతున్న పండుగను చూసి వైసిపి చౌకబారు విమర్శలను ప్రజలంతా తిప్పి కొట్టాలి. సూపర్‌సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళుతుందని, ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

## జిల్లా ఎస్పీని కలసిన నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ అయేషా బేగం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా షేక్ ఆయేషా బేగం నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎక్సైజ్ సూపరిం టెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. షేక్ ఆయేషా బేగంను నెల్లూరు జిల్లా ఏపీఎస్‌బీసీఎల్‌లో విధులు నిర్వహిస్తూ ప్రకాశం జిల్లాకు బదిలీపై వచ్చారు.



## కలెక్టర్‌ను సన్మానించిన చేనేతలు

బాపట్ల, మేజర్‌న్యూస్: కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంతో చేనేతలకు మంచి రోజులు వచ్చాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంపై చేనేత సహకార సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా నివేదించడంతో జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కార్మికుల కలలు నెరవేరాయన్నారు. అవార్డు వచ్చేలా కృషి చేశారని కలెక్టర్ వెంకట మురళి కి చేనేతలు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు గుర్తింపు లభించడం ద్వారా చీరలకు మంచి డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ చెప్పారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చేనేత కార్మికుల కలలు నెరవేరుతాయన్నారు. చేనేత వృత్తికి మంచి డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా చేనేతల సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. చేనేత కార్మికులందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. మీ అందరి కృషితోనే కుప్పడం పట్టు చీరలకు ప్రాచుర్యం వచ్చిందన్నారు. గుర్తింపుతో చేనేతలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా చేనేత చేనేత జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.నాగ మల్లేశ్వర రావు, చేనేత సహకార సంఘాల నాయకులు దివి రాంబాబు, జీవి నాగేశ్వరరావు, కె.వి నాంచారయ్య, శ్రీనివాస రావు, పి,వెంకట సుబ్బారావు, పి.వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బాల కార్మిక వ్యవస్థ నిర్ములన మనందరి బాధ్యత అని వెలిగండ్ల మండల బంగారు బాల్యం కమిటీ చైర్మన్, ఎంపిడిఓ షేక్ మహబూబ్ బాషా అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ మాసం సందర్భంగా సోమవారం వెలిగండ్ల ఎం.పి.డి.ఓ కార్యాలయం నందు సర్వశిక్షా అభియాన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్, బంగారు బాల్యం కమిటీ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్ములనపై సిఆర్ఎఫ్ రూపొందించిన గోడ పత్రిను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ బాలకార్మికుల వ్యవస్థ నిర్ములన మనందరి బాధ్యత అని భారత ప్రభుత్వం 2016 సెప్టెంబర్ 1న బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రత్యేక సవరణ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఎం.ఈ.ఒ రామిరెడ్డి మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం 2025 థీమ్ 'బాలల కోసం సామాజిక రక్షణను విస్తృతం చేయండి బాల కార్మిక వ్యవస్థను అంతం చేయండి' అనే నినాదంతో బడి ఈడు బాలలందరిని బడిలో చేర్పించి బాలకార్మిక వ్యవస్థను అంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అన్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఎస్కె ఖాదర్ బాషా, ఐసిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, బంగారు బాల్యం సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎంపిడిఓ సిబ్బంది రఘు రామ్, సాయి మహతి, ఐసిడిఎస్ సిబ్బంది ఎస్‌డి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో జరుగుమల్లి మండలం సాదువారిపాలెం గ్రామానికి చెందిన కాకర్లమూడి మాధవ రావు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం మాధవరావు సోదువారిపాలెం గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి ఒంగోలు వెళుతూ వల్లూరు సమీపంలోని పేస్ కాలేజీ వద్దకు రాగానే వెనుక నుండి ఎపి27ఆర్4856 నంబర్ గల కారు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా డ్రైవ్ చేస్తూ కాకర్లమూడి మాధవరావు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో మాధవరావు కింద పడి గాయాలు కాగా వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. రిమ్స్ వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## విద్యార్థులకు బుక్స్, బ్యాగులు పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు పి.మాలకొండయ్య అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పెంచికల రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకమైన దృష్టి పెట్టారని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి మన పాఠశాలకు మన గ్రామానికి మంచి పేరు తేవాలని అలాగే తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి ఉదయం ఐదు గంటలకు స్టడీలో కూర్చునే విధంగా సమయం కేటాయించి పిల్లల భవిష్యత్తు కోసం నాంది పలకాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూరిశెట్టి వెంకట శివ నారాయణ, ఆరో వార్డు నెంబర్ ఆకుపాటి వెంకట్రావు, జనసేన పార్టీ హనుమంతునిపాడు మండలం కావేటి సత్య నారాయణ, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. బాల కార్మిక వ్యతిరేక మాసంలో భాగంగా బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పోస్టర్స్‌ను గుడ్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దేవిరెడ్డి రామిరెడ్డి చేతుల మీదుగా మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు ఈనెల 30 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను ఏ పనిలోనూ ఉంచరాదని ప్రతి పిల్లవాడిని బడిలో చేర్పించాలన్నారు. పిల్లలు బాల కార్మికులుగా మారితే వారు ఆటపాటలకు దూరం అవటంతో పాటు తమ విలువైన బాల్యాన్ని కోల్పోతారని అన్నారు. ఎవరైనా పిల్లలను పనిలో చేర్చుకుంటే నిషేధ చట్టం 1986 ప్రకారం శిక్షింపబడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, మండల విద్యాశాఖ అధికారి దేవిరెడ్డి రామిరెడ్డి గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, జూనియర్ అసిస్టెంట్ రఘురాం, అంగన్వాడి సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీడిపప్పు కార్మికుల పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జీడిపప్పు కార్మికుల పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ కార్మికుల జీవితాలలో వెలుగులు నింపేందుకు, చదువులు సజావుగా సాగేందుకు సుమారు 60 మంది కార్మికుల పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్య ద్వారా ఉన్నత స్థితికి కార్మికుల పిల్లలు చేరాలని ఆకాంక్షించారు. పిల్లలు విద్యావంతులైనప్పుడే కార్మికుల కళ్ళల్లో విద్యాకాంతులు వెదజల్లుతాయని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బట్ట మోహన్ రావు, సహాయ కార్యదర్శి నాగాం జనేయులు, సభ్యులు ప్రతి శరత్ బాబు, గుడిమెటి శేఖర్ బాబు, మందా రాపు బుల్లియా, తిలక్, అయ్యప్ప, శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగనన్నపై ప్రజల్లో పెరిగిన నమ్మకం: మేరుగ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అని కూటమి పాలన చూసిన ప్రజలకు బాగా తెలిసి వస్తుందని అన్నారు. బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మేరుగ నాగార్జున. బాపట్ల పట్టణం రథం బజార్ వైయస్ఆర్సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఓటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయంపై పత్రికా సమావేశం నిర్వహించి ధ్వజమెత్తారు మేరుగ నాగార్జున. ఐదు సంవత్సరాల పాటు పరిపాలించమని ప్రజల అవకాశం ఇస్తే సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వం చేతులెత్తేసింది అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా హామీలు పక్కన పెట్టేసిందన్నారు. గోకరించి అడిగిన వారిపై కేసులు నమోదు చపెరుగుతుందని, ప్రజల్లో జగన్ పై నమ్మకం పెరుగుతుందని చంద్రబాబుపై ద్వేషం పెంచుకుంటున్నారని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో అమ్మఒడి అని 87 లక్షల మంది తల్లుల ఖాతాలకు డబ్బులు జమ చేశాము. కానీ కూటమి ప్రభుత్వం 50 లక్షల మందికి మాత్రమే తల్లికి వందనం ఇస్తుందని ఆరోపణలు చేశారు. ఐదు సంవత్సరాలు పరిపాలంచమని ప్రజలు కూటమి ప్రభుత్వానికి అవకాశం ఇస్తే సంవత్సర కాలముకే పరిపాలన చేయలేక కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆయన అన్నారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఏదైనా చేసిందంటే ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయమని ప్రజలు అడిగితే వాళ్లను తీసుకొని వెళ్లి కటకటాల వెనక్కి నెట్టడమేనని, ఈ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి అని ఆయన ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు వైయస్ఆర్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో మహిళపై దాడి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిల్లమ్మ ఆర్చి దగ్గర గల కొబ్బరి కాయల కొట్టు వ్యాపారి కూతురు అన్నపూర్ణపై ఆదివారం రాత్రి సుమారు ఏడు గంటల 30 నిమిషాలకు దాడి జరిగింది. ఈ దాడిలో పాతూరుకి సంబంధించి చెరుకూరు గణేష్, చెరుకూరి మురళి, పుల్లకర బుజ్జి అన్నపూర్ణ పై దుర్భాషలాడుతూ అమానుషంగా రాయితో తలపై తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన అన్నపూర్ణ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే స్థానికులు వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జనార్ధనకు సమాచారం అందించగా తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని దాడికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన అన్నపూర్ణని చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్నపూర్ణ తండ్రి తమపై దాడి చేసిన వారిని చట్టపరమైన చర్య తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారిగా కాశీ విశ్వనాథ్ నియామకం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్:ఇటీవల మండల వ్యవసాయ శాఖ అధికారుల బదిలీల ప్రక్రియ క్రమంలో ఇక్కడ పనిచేస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి టంగుటూరు మండలం కు బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ మండలంకు వేటపాలెం మండలం నుంచి కాశి విశ్వనాథ్ నియమించబడ్డారు సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో గ్రామ సచివాలయ వ్యవసాయ సంచాలకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ ఈ మండలంలో 15 సచివాలయాలు ఉన్నాయని ఆయా గ్రామాల్లో వ్యవసాయ సంచాలకులు రైతులకు అందుబాటు ఉండాలని వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీలపై రైతులకు తెలియపరచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మరోసారి అవగాహన కల్పించారు. చేసే పని బాధ్యతతో చేయాలని ఏదో వచ్చాం ఉద్యోగం చేశామంటూ సచివాలయంలో పనిచేస్తూ బాధ్యత మర్చిపోకుండా విధులు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు.

## నాటుసారా నిర్మూలనపై అవగాహన ర్యాలీ




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం దోర్నాల మండలంలోని వై.చెర్లోపల్లి, పనుకుమడుగు, తిమ్మాపురం గ్రామా లలో దాడులు నిర్వహించగా ఎటువ ంటి కేసులు లభించలేదు. తదుపరి ఆయా గ్రామాలలో పాత ముద్దాయిల ఇల్లు తనిఖీ చేయగా ఎటువంటి కేసులు లభించలేదు. తదుపరి ఆయా గ్రామాలలో నాటుసారా నిర్మూలన కొరకు ర్యాలీ నిర్వహిం చారు. తదుపరి దోర్నాల మండల తహసీల్దార్ వారి వద్ద ఇద్దరు ముద్దాయిలని రూ.2లక్షలకు బైండోవర్ చేయడం జరిగింది. తదుపరి మోట్ల వద్ద అక్రమ మద్యం కొరకు వాహనాలను ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, మార్కాపురం తనిఖీ చేశారు.

## అంగన్వాడీ పిలుస్తుంది 'రా' ర్యాలీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక వడ్డెరపాలెం అంగన్వాడి కేంద్రం నందు సోమవారం అంగన్వాడీ పిలుస్తుంది రా అనే కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలందరూ అంగ న్వాడి కేంద్రాల్లో ఉండాలని ఐసిడిఎస్ సంతనూతలపాడు సూపర్వైజర్ బి.సా విత్రి కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య లభించు నని సూపర్వైజర్ సావిత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పాఠశాల రెడీ నెస్ ప్రోగ్రాము ను సర్వ శిక్ష అభియాన్ ఏఎంఓ నాగేశ్వరరా వు, ఎఫ్ఎల్ఎన్ జిల్లా కోఆర్డినేటర్ సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి ప్రారంభిం చారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మావతి, మరియమ్మ, లక్ష్మి, నాగేంద్రం, తేజ, అరుణ, రాధ, రమణమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.